# ప్రజాశక్తి

శుక్రవారం 21 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మార్కాపురం బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

### అధికారంలోకి వచ్చాక..

## నిరుద్యోగులకు భృతి ఇస్తా..

- 'వెలిగొండ'ను పూర్తి చేస్తా..
- మార్కాపురం సభలో చంద్రబాబునాయుడు

5లో

పుట్టినరోజు కేక్ కట్ చేసి.. చిన్నారికి తినిపిస్తున్న చంద్రబాబునాయుడు

### చంద్రబాబుకి యర్రగొండపాలెంలో

## పర్యటించే అర్హత లేదు..

రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

5లో

### చందలూరులో

## ఆరుగురికి కరోనా

మొయ్ 5లో

## ఎదుగుదల లేమికి పౌష్టికాహార లోపమే కారణం

**ప్రజాశక్తి-పంగులూరు**

పిల్లల్లో ఎదుగుదల లేకపోవడానికి పౌష్టికాహార లోపమే కారణమని జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్ అన్నారు. గురువారం పంగులూరులోని పలు ప్రాంతాల్లో ఎదుగుదల లోపించిన చిన్న పిల్లలను ఆయన పరిశీలించారు. పిల్లల వయసు, బరువు, ఎత్తు, మొదలైన వివరాలను తెలుసుకొని వారి తల్లిదండ్రులను పిల్లలకు పుష్టికరమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. చిన్న వయసులో పిల్లల్లో ఎదుగుదల లోపిస్తే అది భవిష్యత్తులో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని, చిన్నప్పటి నుంచే పిల్లల ఆరోగ్యాలను తల్లులు జాగ్రత్తగా పరిశీలించాలని, ఏమైనా లోపాలు ఉంటే వైద్యుల సలహాలు తీసుకోవాలని అన్నారు. పంగులూరు ముస్లిం కాలనీలోని షేక్ ఫాతిమా కుమార్తె షేక్ అఫ్రీన్‌ను పరిశీలించారు. ఆమె వయసుకు తగినంత ఎత్తులేకపోవడం పట్ల ఫాతిమాను ప్రశ్నించారు. అనంతరం పంగులూరు-2 సచివాలయంలోని జగనన్న లేఅవుట్‌ను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. జగనన్న కాలనీలోని ఇళ్లను త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డిఈ శర్మ, ఏఈ కిషోర్ కుమార్, పంగులూరు పంచాయతీ కార్యదర్శి లామ్ సునీత, ఏఎన్‌ఎం ఎస్తేరురాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనంతలక్ష్మి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మోజేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాయపాటి రాణి, అంగన్‌వాడీ టీచర్ పాలపర్తి రజిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రత్నకుమారిపై వేటు

**ప్రజాశక్తి-పర్చూరు**

పర్చూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తప్పిస్తూ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. మార్గదర్శకాలు పాటించకపోవటంతో పాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యం, దస్త్రాల నిర్వహణ సరిగా లేకపోవటం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని విధుల నుంచి తప్పించారు. పర్చూరు బిఏఆర్‌టిపి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న జి రత్నకుమారి విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులకు సక్రమంగా రశీదులు ఇవ్వటం లేదని, బ్యాంకుల్లో ఉన్న నగదును నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసి వాడుకున్నారని, ఇంగ్లీషు చెప్పాల్సి ఉన్నా తరగతులకు వెళ్లటం లేదని తదితర విషయాలను ఫిర్యాదులో పొందుపరచినట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ ఇచ్చిన వివరాలు సక్రమంగా లేకపోవటంతో కమీషనర్‌కు ఆర్‌జెడి నివేదిక పంపారు. ప్రిన్సిపాల్‌పై జరిపిన విచారణలో అవకతవకలు ఉన్నట్లు నిర్ధారించటంతో బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కళాశాల పిడి ఈదర చింపారెడ్డి బాధ్యతలు చేపట్టారు.

రామకృష్ణకు నివాళి అర్పిస్తున్న కౌన్సిలర్లు

## కౌన్సిలర్ రామకృష్ణకు సంతాపం

**ప్రజాశక్తి-రేపల్లె:** పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ అన్నే రామకృష్ణ అకాల మరణానికి కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో గురువారం రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్లు టివికె గుప్త, ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిల్‌లో రామకృష్ణ హుందాగా వ్యవహరించేవారని అన్నారు. ఆయన మృతితో ఏర్పడిన ఖాళీని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు తెలియజేసేందుకు, ఆయన మృతిని నమోదు చేసేందుకు కౌన్సిల్ ముందుకు తీసుకు వచ్చారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ, కమిషనర్ విజయ సారథి కౌన్సిల్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను ప్రోత్సహించండి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

బాపట్ల పర్యాటక రంగానికి సంబంధించిన రెండు ప్రతిపాదనలు పెండింగ్‌లోనే ఉన్నాయని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా సంయుక్త కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను కలెక్టరేట్‌లో జరిగే సమావేశాల్లో వినియోగించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి చెప్పారు. తద్వారా పొదుపు మహిళల జీవనోపాధులు వృద్ధి చేయడానికి దోహదపడుతుందని, ఆర్థిక వనరులు మెరుగుపడతాయన్నారు. రీ సర్వేకు సంబంధించిన భూ హక్కు పత్రాల జారీ ప్రక్రియ కోసం ముద్రణ కార్యక్రమాన్ని వారంలో చేపడతామని ఆయన తెలిపారు. దస్త్రాలను పరిశీలించి ఆయా గ్రామాలలో భూ హక్కుదారులకు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద వివిధ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై జరిగిన వీక్షణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా, అధికారులు

జగనన్న పాలవెల్లువ పథకం, పంటల సాగు, పక్కా గృహ నిర్మాణాలు, గ్రామీణ నీటి వ్యవస్థ, అమృత సరోవర్, సామాజిక మరుగుదొడ్ల భవన నిర్మాణాలపై ఆయన పలు సూచనలు చేశారు. వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డిఆర్‌ఓ కె లక్ష్మిశివజ్యోతి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

వేసవి సందర్భంగా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. వేసవి కారణంగా రాత్రి సమయాలలో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించడం, ఇంటి తలుపులు తెరచి ఆదమరచి నిద్రిస్తున్నారని అన్నారు. ఇదే అవకాశంగా తీసుకొని నేరస్తులు ఇండ్లలోకి చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి రాత్రి సమయాలలో ఇంటి తలుపులు తెరచి నిద్రించరాదని హెచ్చరించారు. ముఖ్యంగా ఇండ్లలోని విలువైన వస్తువులు, నగదును బీరువాల్లోనే దాచుకునే అవకాశం ఉన్న కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరైనా విహారయాత్రలకు, తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు తాత్కాలికంగా ఇంటికి తాళాలు వేసి వెళ్లాల్సివచ్చిన సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందజేస్తే సంబంధిత పోలీసులు వచ్చి ఆ ఇంట్లో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కెమెరాలను ఉచితంగా అమర్చుతారన్నారు. ఆ ఇంట్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు ఉన్నా వెంటనే సదరు కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్‌లో సైరన్ మోగుతుందని, తద్వారా పోలీసులు ఆ ఇంటికి చేరుకుని దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునే వీలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ఆ ఇంటిపై నిరంతర నిఘాను ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విధంగా చేయడం వలన ఆ ఇండ్లలో చోరీలను అరికట్టడానికి పోలీసులకు వీలవుతుందని ఎస్పీ తెలిపారు. వేసవి కాలంలో చోరీలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరిం చాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసుల ద్వారా ప్రతిరోజూ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళంవేసి ఉన్న గృహాల యొక్క సమాచారాన్ని సేకరించుకొని, రాత్రి గస్తీ తిరిగే సిబ్బందికి సదరు సమాచారం అందజేసి వారు ఆ గృహాలను సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట గస్తీ తిరిగే సిబ్బంది పోలీస్ సైరన్ వేసుకుంటూ తిరగాలని, అనుమానంగా ఉన్న ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా విచారించి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు సేకరించాలన్నారు. తద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చునని, అప్పుడే దొంగతనాలను నివారించగలుగుతామని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు.


**మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**F.D.P.No. 89/2020**
**O.S.No. 89/2017**

**చెన్నా రాజ్యలక్ష్మి,**
మరియు ఇతరులు ...పిటిషనర్లు / వాదులు
వర్సెస్
**బత్తుల శివరామ్ ప్రసాద రావు**
... రెస్పాండెంట్ / ప్రతివాది

**నోటీసు**

To,
**బత్తుల శివరామ్ ప్రసాద రావు,**
తండ్రి బ్రహ్మయ్య, వ్యాపారం,
R/o 9th వార్డు, సుభాష్ రోడ్డు, కనిగిరి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా. ఎ.పి.

పై నెంబరున పిటిషనర్లు / వాదులు మీ మీద FDP పిటీషన్ పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 21-4-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా తేది: 21-4-2023**
**కందుకూరు**

**వై. సాంబశివ రావు**
పిటిషనర్లు / వాదుల తరపు అడ్వకేట్
కందుకూరు.



**పాస్ పోర్ట్ పోయినది**

షేక్ షఫీ తండ్రి షేక్ హుస్సేన్ అహ్మద్ పామూరు, ప్రకాశం జిల్లా అను నేను L3172759 నంబర్ గల పాస్ పోర్ట్ మోటార్ సైకిల్ లో పెట్టుకొని జెరాక్స్ కోసం వెళుతున్న సమయంలో పోగొట్టు కున్నాను. ఎవరికైనా దొరికిన యెడల మిత్రులు సహృదయంతో ఈ క్రింది అడ్రస్‌కి తెలియ జేయగలరని కోరుతున్నాను.

నా చిరునామా
**షేక్ షఫీ,తండ్రి షేక్ హుస్సేన్ అహమ్మద్**
**H.No.6-132-2,** ఎస్ఎన్ పురం, ఎన్జీవో కాలనీ
పామూరు, ప్రకాశం జిల్లా
మొబైల్ నెంబర్. **9908038048**



**మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**OS No.875/2019**

నాదెండ్ల పార్వతి .....వాది
మరియు
కందిమళ్ల రామాంజనేయులు ....ప్రతివాది
To
కంది మళ్ళ రామాంజనేయులు,
తండ్రి నారాయణస్వామి డోర్ నెంబర్
7-278(6/1)సుజాతనగర్,1 వ లైన్ ,ఒంగోలు.

పై నెంబర్ గల దావా వాది దావా పరిహారం నిమిత్తం మీ మీద పై నెంబర్ దావా దాఖలు చేయగా మీ నోటిసు నిమిత్తం తేదీ 27-04-2023 కి వాయిదా వేసి ఉన్నారు సదరు విషయంపై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల సదరు తేది న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వాయిదా వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల ఈ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకోవలసినది

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

**ఇట్లు**
**అల్లంనేని నాగేశ్వరరావు**
**వాది తరపు న్యాయవాది**
**ఒంగోలు**



**మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

**I.A.No.579/2023**
**O.S.No. 33/2011**

1) మర్రిపూడి వరలక్ష్మీ (డైడ్)
(2)మర్రిపూడి వెంకటేశ్వర్లు (డైడ్),
3) మర్రిపూడి వీరాంజనేయులు .... వాదులు
వర్సెస్
కంచర్ల రమణమ్మ (డైడ్) మరియు 7 మంది.
..... ప్రతివాదులు
To
8వ రెస్పాండెంట్
మర్రిపూడి శ్రీనివాసులు, తండ్రి వేంకటేశ్వర్లు,
అనకర్లపూడి గ్రామం & పోస్ట్.కొండపి మండలం,
ప్రకాశం జిల్లా - 523270.

పై నెంబరు దావాలో మిమ్ములను మర్రిపూడి వరలక్ష్మీ వారసుడుగా 8 వ ప్రతి వాది గా చేర్చుటకు ఐ.ఎ.నెం: 579/2023 పిటిషన్ ను మర్రిపూడి వీరాంజనేయులు దాఖలు చేయగా మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీస్ పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు నోటీస్ జారీచేయుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 01-05-2023 న ఉదయం 10:30 గం॥ఎలకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన ఐ.ఎ.నెం. 579/2023లో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపు కోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఐ.ఎ.నెం.579/2023 ను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**ఒంగోలు**
**Date: 18-04-2023**

**పంగులూరి గోవిందయ్య**
**వాది తరపున న్యాయవాది,**
**ఒంగోలు**



**మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

**I.A.No.577/2023**
**O.S.No. 33/2011**

1) మర్రిపూడి వరలక్ష్మీ (డైడ్)
(2)మర్రిపూడి వెంకటేశ్వర్లు (డైడ్),
3) మర్రిపూడి వీరాంజనేయులు .... వాదులు
వర్సెస్
కంచర్ల రమణమ్మ (డైడ్) మరియు 7 మంది
..... ప్రతివాదులు
To
8వ రెస్పాండెంట్
మర్రిపూడి శ్రీనివాసులు, తండ్రి వెంకటేశ్వర్లు,
అనకర్లపూడి గ్రామం & పోస్ట్.కొండపి మండలం,
ప్రకాశం జిల్లా - 523270.

పై నెంబరు దావాలో మిమ్ములను 8వ ప్రతివాదిగా చేర్చుటకు 3825 రోజుల ఆలస్యం అయిన కారణంగా ఆలస్యాన్ని మన్నించమని ఐ ఎ నెం.577/2023 పిటిషన్‌ను మర్రిపూడి వీరాంజ నేయులు దాఖలు చేయగా మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీస్ పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు నోటీస్ జారీచేయుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 01-05-2023 న ఉదయం 10:30 గం॥ఎలకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన ఐ.ఎ.నెం.577/2023లో అభ్యంత రాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఐ.ఎ.నెం. 577/2023 ను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానిం చబడునని తెలియజేయడమైనది.

**ఒంగోలు**
**Date: 18-04-2023**

**పంగులూరి గోవిందయ్య**
**వాది తరపున న్యాయవాది,**
**ఒంగోలు**



**మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**

**I.A.No.578/2023**
**O.S.No.33/2011**

1) మర్రిపూడి వరలక్ష్మీ (డైడ్)
(2)మర్రిపూడి వెంకటేశ్వర్లు (డైడ్),
3) మర్రిపూడి వీరాంజనేయులు .... వాదులు
వర్సెస్
కంచర్ల రమణమ్మ (డైడ్) మరియు 7 మంది
..... ప్రతివాదులు
To
8వ రెస్పాండెంట్
మర్రిపూడి శ్రీనివాసులు, తండ్రి వేంకటేశ్వర్లు,
అనకర్లపూడి గ్రామం & పోస్ట్.కొండపి మండలం,
ప్రకాశం జిల్లా - 523270.

పై నెంబరు దావాలో మిమ్ములను 8వ ప్రతివాదిగా మర్రిపూడి వరలక్ష్మీ వారసుడుగా చేర్చుటకు సకాలంలో పిటిషన్ దాఖలు చేయనందున కోర్టువారు అబేట్ చేసియుండగా అబేట్ మెంట్ ఆర్డర్ రద్దు పరచుటకు ఐ.ఎ.నెం: 578/2023 పిటిషన్ ను మర్రిపూడి వీరాంజనేయులు దాఖలు చేయగా మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీస్ పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు నోటీస్ జారీచేయుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 01-05-2023 న ఉదయం 10:30 గం॥ఎలకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన ఐ.ఎ.నెం. 578/2023లో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపు కోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఐ.ఎ.నెం.578/2023 ను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**ఒంగోలు**
**Date: 18-04-2023**

**పంగులూరి గోవిందయ్య**
**వాది తరపున న్యాయవాది,**
**ఒంగోలు**

## 'పది' స్పాట్ వ్యాల్యూషన్‌లో

# ఉపాధ్యాయుడు మృతి

మృతిచెందిన శ్రీనివాసరావు (ఇన్‌సెట్‌లో) శ్రీనివాసరావు (ఫైల్)

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్, పర్చూరు**

ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామానికి చెందిన బోడావుల శ్రీనివాసరావు(46) బాపట్లలో జరుగుతున్న పదో తరగతి స్పాట్ వ్యాల్యూషన్ విధులు నిర్వహిస్తూ పని ఒత్తిడికి లోనై మృతి చెందాడు. గత రెండు రోజుల నుంచి జవాబు పత్రాలు దిద్దేందుకు రోజూ బాపట్ల వెళుతున్నాడు. పని భారం అధికమవటంతోపాటు అక్కడ సౌకర్యాలు లేకపోవటంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై నోటి వెంట నురుగు వచ్చి పడిపోవటంతో సహ ఉపాధ్యాయులు గమనించి ఆసుపత్రికి తరలించారు. సరైన సౌకర్యాలు లేకపోవటంతో గుంటూరు వైద్యశాలకు తరలించే క్రమంలో శ్రీనివాసరావు మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరావు పర్చూరు వైఆర్ హైస్కూలులో గణిత ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు. 2003 నుంచి పర్చూరులోనే ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్నారు. 20 సంవత్సరాల అనుభవం ఉంది. నూతన జిల్లా ఏర్పడటం, సరైన ఏర్పాట్లు లేకపోవటంతో ఉపాధ్యాయులంతా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు సహ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎండల తీవ్రతకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**పలువురి నివాళి**

టీచర్ శ్రీనివాసరావు మృతికి డిఇఒ రామారావు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, పాఠశాల కరస్పాండెంట్ యార్లగడ్డ ఉమాదేవి, పర్చూరు ఉప విద్యా శాఖాధికారి ఎ కిరణ్ కుమార్, మండల విద్యాశాఖాధికారి డి నాగేశ్వరరావు, ఫ్యాప్టో అధ్యక్షులు బి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి సురేష్, కోశాధికారి డి ప్రసాదరావు, పిచ్చయ్య, జె వినయ్, సోషలిజం, ఎం వెంకటేశ్వరరెడ్డి, వైఆర్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఈదర రాజశేఖర్, ఉప్పుటూరు యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగతోటి శ్రీనివాసరావు, ఇంకొల్లు మండల యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

పొలాలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ సరోజిని

## మొక్కజొన్న పొలం సందర్శన

**ప్రజాశక్తి-నగరం**

గత నెలలో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న, వేరుశెనగ పొలాలను ఆర్‌డిఒ పి సరోజిని గురువారం సందర్శించారు. నష్టపోయిన పొలాల జాబితాలో నమోదు చేసిన రైతుల పేర్లను మరోసారి పరిశీలించేందుకు ఆర్‌డిఒ సరోజినితో పాటు మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కెవి శ్రీనివాసరావు వచ్చి సూపర్ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారులు వి రమేష్ బాబు, ఎం సుమంత్, వ్యవసాయ విస్తరణ అధికారి కె నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు, రైతు సంఘం నాయకులు

**ప్రజాశక్తి-పంగులూరు**

పంగులూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పంగులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఒక్క విత్తనం కూడా వదలకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, విత్తనం ఇచ్చేది మొదలుకొని, పంట కొనుగోలు చేసే వరకు రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తాయని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అమలకు నోచుకోవటం లేదని అన్నారు. ప్రైవేట్ వ్యాపారులంతా సిండికేట్ అయ్యి, రైతు దగ్గరకు సరుకు వచ్చే సమయంలో ధరను పూర్తిగా తగ్గించి వేస్తున్నారని అన్నారు. 10 రోజుల క్రితం క్వింట 2,200 రూపాయలు పలికిన మొక్కజొన్న, ప్రస్తుతం 1,750 రూపాయలకు దిగజార్చారన్నారు. రైతులు క్వింటాకు 450 రూపాయలు చొప్పున నష్టపోవాల్సి వస్తుందని, ఎకరాకు 15 వేల రూపాయలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా శనగలు కొనుగోలు చేసేందుకు 25 రోజుల క్రితం ఈ ప్రాంతంలోని పంగులూరు, చందలూరు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, ఇంతవరకు ఒక్క విత్తనం కూడా కొనుగోలు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్నలను, శనగలను కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇంటూరి శ్రీనివాసరావు, ఆదుం సాహెబ్, గొట్టిపాటి ఆదినారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**మార్టూరు రూరల్:** మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం వాటిని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని అట్టహాసంగా ప్రకటించి నేటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవటం దారుణమని రైతు సంఘం మండల కార్యదర్శి వీరవల్లి కృష్ణమూర్తి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్టూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని సంతమాగులూరు, బల్లికురవ, జె పంగులూరు, మార్టూరు మండలాల రైతులు తాము పండించిన మొక్కజొన్న పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో పండించిన పంటలపై చేసిన అప్పులు తీర్చుకోవడానికి గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు, గొట్టిపాటి శేషాద్రి, బోడెంపుడి సూరిబాబు, ఎనికపాటి రాంబాబు పాల్గొన్నారు.

## పర్చూరులో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-పర్చూరు**

పర్చూరు రోటరీక్లబ్, పర్చూరు గంగ ఆధ్వర్యంలో పర్చూరు వై జంక్షన్‌లో చలివేంద్రాన్ని, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దారు కె నెహ్రూబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూబాబు మాట్లా డుతూ వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం శుభపరిణామమన్నారు. ఎంతోమంది దాహార్తిని తీరుస్తున్న పర్చూరు రోటరీ క్లబ్, పర్చూరు గంగ వారిని ఈ సందర్భంగా అభినందించారు. 400 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, పి చంద్రశేఖర్‌రావు, ట్రస్టు అధ్యక్షులు గడ్డిపాటి శ్రీనివాసరావు, పి సదానందరెడ్డి, కోట హరిబాబు, కాసా అశోక్ కుమార్, వెంకన్న, కోట శ్రీనివాసరావు, నరిశెట్టి విపిన్‌బాబు, రావి సత్యనారా యణ, అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు తులసి శివనాగేశ్వరరావు, రంగిశెట్టి ఆంజనేయులు, సురేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం అగ్నికి ఆహుతి

**ప్రజాశక్తి-చీమకుర్తి**

నిత్యం వేలాదిమందికి దాహార్తిని తీర్చుతూ ప్రజల మన్నలు పొందుతున్న నిమ్మకాయ కూలింగ్ చలివేంద్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారు. ఒంగోలు-కర్నూలు రోడ్డు రామతీర్థం సెంటర్ సమీపంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అభిమాని, గ్రానైట్ వ్యాపారి వెలుగు సుబ్బారావు గత ఐదేళ్లుగా నిమ్మకాయ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఈ నెల 4వ తేదిన యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ ప్రారంభించారు. నిత్యం ఒంగోలు-కర్నూలు రోడ్డుపై వెళ్లే వందలాది వాహనాల వారు, గ్రానైట్ కార్మికులు చలివేంద్రం వద్ద మంచినీళ్లు తాగి సేదతీరేవారు. రోజుకు నాలగు వేలమందికి నిమ్మకాయ మంచినీళ్ళు అందిస్తూ ప్రజల మన్ననలు పొందింది. అయితే గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చలివేంద్రానికి నిప్పు పెట్టడంతో చలివేంద్రం అగ్నికి ఆహుతి అయ్యింది. విషయం తెలుసుకున్న బాటసారులు, వాహనాదారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చలివేంద్రం నిర్వాహకుడు వెలుగు సుబ్బారావు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏగిరిబాబు, స్థానిక ఎస్ఐ రామిరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**రేపటి నుంచి చలివేంద్రం పున:ప్రారంభం**

దగ్ధమైన చలివేంద్రానికి తొలగించి మరమ్మతులు నిర్వహిస్తున్నామని, శనివారం నుంచి దానిని పున:ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు వెలుగు సుబ్బారావు తెలిపారు. వ్యయ ప్రయాసలకోర్చి గత ఐదేళ్లుగా చలివేంద్రం నిర్వహిస్తున్నటు తెలిపారు. ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఇంకొల్లులో రంజాన్ తోఫా అందిస్తున్న బాబర్ బాషా

## రంజాన్ తోఫా పంపిణీ

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్**

ఇంకొల్లు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాబర్‌బాషా పేద ముస్లిములు 300 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పండుగకు పేద వారు పస్తు ఉండకూడదనే భావనతో వారికి అవసరమైన సుమారు వెయ్యి రూపాయల విలువైన పండుగ సరుకులను కుటుంబ సభ్యులు ప్యాకింగ్ చేసి పేదలకు అందించారు. ప్రతి ఏటా రంజాన్, బక్రీద్ పండుగకు తాము ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని బాబర్‌బాషా వివరించారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎస్ఆర్‌టిసి ఇంకొల్లు కంట్రోలర్ షేక్ బాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రవిబాబు

## 24 నుంచి బొల్లుపల్లెలో రీసర్వే

**ప్రజాశక్తి-అర్ధవీడు:** ఈ నెల 24 నుంచి మండలంలోని బొల్లుపల్లి రెవెన్యూ ఇలాకాలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తహసీల్దార్ కె రవిబాబు తెలిపారు. బొల్లుపల్లిలో గురువారం నిర్వహించిన గ్రామసభలో రీ సర్వేపై భూయజమానులకు అవగాహన కల్పించారు. మొత్తం 723 సర్వే నెంబర్లకు గాను మూడు బృందాలు సర్వేలో పాల్గొంటాయని చెప్పారు. రోవర్ ద్వారా హద్దులు వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సర్వే 40 రోజుల వరకు ఉంటుందని, గ్రామంలో భూములు ఉండి వేరే చోట నివాసం ఉంటున్న వారు సర్వే సమయంలో గ్రామానికి వచ్చి సర్వే చేయించుకోవాలని ఆయన అన్నారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. గ్రామసభలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు నాయబ్ హుస్సేన్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన హక్కు పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని, అలాగే రైతులు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు తమకు అందజేయాలని తెలిపారు. భూమి రీ సర్వే అనంతరం రైతులకు భూ హక్కు పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్పంచి గైర్హాజరయ్యారు. ఈ గ్రామ సభలో ఎంపీటీసీ సిద్ధారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వీఆర్వో దానియేలు, సర్వేయర్లు, వీఆర్ఏలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

కాలిపోయిన కరెన్సీ నోట్లు

**ప్రజాశక్తి-చీరాల**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ఈపూరు పాలెంలో జరిగింది. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఈపూరుపాలెం సత్రంబజారులో గుండపు పద్మావతికి చెందిన ఇంట్లో గురువారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంబవించింది. ప్రమాదవశాత్తూ విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు వ్యాపించి మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు సమాచారాన్ని అగ్నిమాపక కేంద్రానికి అందజేశారు. వారు వచ్చి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో పద్మావతి నూతన ఇంటిని నిర్మించుకునేందుకు ఇంటిలో దాచిపెట్టుకున్న నగదు రూ.10 లక్షల నోట్లు అగ్నికి ఆహుతయ్యాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. నగదుతోపాటు ఇల్లు, వస్తువులు, ఇంటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, కుమారుడికి సంబంధించిన మానసిక దివ్యాంగుల నిర్ధారణ పత్రం, బ్యాంకు పుస్తకాలు తదితర విలువైన వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు బాధితురాలు పద్మావతి వాపోయారు. చేనేత వృత్తి చేసుకుని జీవించి తనకు ఈ ఘటనలో నష్టం జరిగిందని ప్రభుత్వం, నాయకులు తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితురాలు కన్నీరుమున్నీరయ్యారు. ఘటన జరిగిన విషయం తెలుసుకున్న ఈపూరుపాలెం ఎస్ఐ జనార్ధన్, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి గాయాలు

**ప్రజాశక్తి-కొనమిట్ల**

కొనకనమిట్ల మండలంలోని గార్లదిన్నె గ్రామంలో గురువారం ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదం సమయంలో ట్రాక్టర్‌లో 20 మంది కూలీలు ఉన్నారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు, మరికొందరిని ఓబులరెడ్డి హాస్పిటల్‌కు తరలించినట్లు సమాచారం.

## నేటి నుంచి పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్**

పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ శుక్రవారం నుంచి ప్రారంభమవు తుందని నిర్వాహకులు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో మే 2వ తేదీ వరకు శిక్షణ జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. పూర్తి వివరాలకు సెల్ 98663 81968 నంబరులో సంప్రదించాలన్నారు.

పుట్టినరోజు కేక్‌ను కట్ చేస్తున్న చంద్రబాబునాయుడు

చంద్రబాబుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయకుల సన్మానం

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న స్వామి, జనార్ధన్

# పేదలను కోటీశ్వరులను చేస్తా..

**- అదే నా సంకల్పం..**

**- ఐడియాలజీ కాన్సెప్ట్ విడుదల**

**- నేనూ చాలా పేద కుటుంబంలో పుట్టా..**

**- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు**

**ప్రజాశక్తి-మార్కాపురం**

పేద ప్రజలను కోటీశ్వరులను చేయడమే తన సంకల్పం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం నాడు చంద్రబాబు మార్కాపురంలో మహిళలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక ఐడియాలజీ కాన్సెప్ట్‌ను టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించారు. రెండు అంశాలపై సంకల్పం తీసుకుంటున్నట్లుగా ఆయన సభలో ప్రకటించారు.

ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడున్నా... ఏ రంగంలో ఉన్నా... నంబర్-1 స్థానంలో నిలవాలన్నది నా తొలి సంకల్పం అని చంద్రబాబునాయుడు అన్నారు. అందుకోసమే పని చేస్తానని చెప్పారు. తెలుగు ప్రజల్లో ఉండే పేద వర్గాలంతా కోటీశ్వరులు కావాలన్నది నా రెండో సంకల్పం అని తెలిపారు. అనుభవం, విజన్, టెక్నాలజీ వాడుకోవడం, సంపన్నులు తోటి వారికి సాయం చేయడం, ప్రజల మద్దతుతో ఈ కలను సాకారం చేసుకోవచ్చని చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఐడియాలజీ కాన్సెప్ట్‌ను చంద్రబాబు నాయుడు వేదికపై సాధారణ మహిళలు, పిల్లలతో కలిసి విడుదల చేశారు. విజన్ 2020 వల్లనే హైదరాబాద్ నగరం నేడు ధనికులు ఎక్కువగా ఉన్న నగరాల్లో ప్రపంచంలో 65వ స్థానానికి వచ్చిందన్నారు. పేదలు కోటీశ్వరులు కాకూడదా? జగన్ ఒక్కడే కోటీశ్వరుడు కావాలా? వైసీపీ దొంగలు చెప్పే మాయ మాటలు నమ్ముతారా? సంపద సష్టించి, దాన్ని అందరికీ సమానంగా పంచాలన్న నా ఆలోచనలు నమ్ముతారా? అని ప్రశ్నించారు.

ఆర్థిక అసమానతలు లేని సమాజం నిర్మించేందుకు తాను పనిచేస్తానని, దీని కోసం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక పాలసీలు రూపొందిస్తానని చంద్రబాబు అన్నారు. దేశ విదేశాల్లో ఉన్న వారు తమ వారిని పైకి తెచ్చేందుకు తమ వంతు సాయం చేయాలని చంద్రబాబు కోరారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పరంగా చేసేది చేస్తామని చెప్పారు. తాను తీసుకున్న సంకల్పం నెరవేర్చేందుకు ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా మద్దతు ఇవ్వాలని కోరారు.

ఐటీరంగంలో యువతులు యువకులతో సమానంగా దూసుకెళుతున్నానన్నారు. ఆనాడు తాను నాటిన మొక్క నేడు మహావక్షమై ఐటీఫలాలను ప్రపంచానికి అందిస్తోందన్నారు. ప్రపంచంలోని తెలుగు వారు అందరూ ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తే జాతికి మేలు జరుగుతుందని భావించి, తాను వచ్చాక రాష్ట్ర స్థాయిలో వాటిని అమలుచేశానన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న భారతదేశంలో 1998లో మంచి రోడ్లు లేవని, నాటి ప్రధాని వాజ్‌పేయ్‌కి చెప్పా నన్నారు. డబ్బు లేకుండా రోడ్లు ఎలా వేస్తారని ఆయన అన్నారన్నారు. ప్రజలే రోడ్లు వేయించు కుంటారు, ప్రభుత్వం తరుపున ఎంత ఇస్తారో ఇవ్వండి అని చెప్పి, దేశవ్యాప్తంగా అన్ని నగరాలు, ప్రధాన పట్టణాలను అనుసంధానిం చేలా పెద్ద రోడ్ల నిర్మాణాన్ని చేపట్టేలా చేశాన న్నారు. అది సంస్కరణల ఫలితమేనన్నారు.

## సెల్‌ఫోన్ లేకుండా ఉండలేరు.!

సాంకేతిక విప్లవంలో భాగంగా తాను సెల్ ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారు... ఇప్పుడు సెల్‌ఫోన్ లేకుండా ఒక్కరైనా ఉన్నారా? భార్య లేకపోయినా ఉండగలరేమో గానీ... సెల్ ఫోన్ లేకుండా ఉండలేరన్నారు. సెల్‌ఫోన్‌తోనే అన్ని పనులూ చక్కబెట్టుకుంటున్నారని చెప్పారు. ఇక్కడే ఉండి మీ ఇంట్లోని ఏసీని ఫోన్‌తోనే ఆఫ్ చేస్తున్నారు. ఐటీ సాంకేతికతను అన్నివర్గాలకు చేరువచేశానని చెప్పారు.

## ఎన్టీఆర్ దైవంలా కొలువయ్యారు..

పుట్టుకతో అందరూ సాధారణ మనుషులేనని, సాధారణ కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ అసాధారణ స్థాయికి ఎదిగారంటే ఆయన పడిన కష్టం... ఆయన పట్టుదల...కషే అందుకు కారణమన్నారు. విజయవాడలో పాలు అమ్ముతూ, తన కుటుంబాన్ని పోషించుకున్నారన్నారు. పాలు అమ్ముతూనే చదువుకున్నారన్నారు. అలాంటి వ్యక్తి సినీరంగంలో, రాజకీయాల్లో చరిత్ర గర్వించేలా ఎదిగారని, మన అందరి గుండెల్లో దైవంలా కొలువయ్యారని చెప్పారు.

జన్మదిన వేడుకలలో భాగంగా స్వయంగా భోజనాలు వడ్డిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

## నేను కూడా చాలా పేద కుటుంబంలోనే పుట్టా..

నేను కూడా చాలా పేద కుటుంబంలోనే పుట్టా.. చిన్నప్పుడు నడిచివెళ్లే ప్రాథమిక విద్యను పూర్తి చేశా.. వాగులు, వంకలు దాటివెళ్లి హైస్కూలు చదువు పూర్తి చేశా.. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన నేను ఇన్ని సంస్కరణలు చేస్తానని అనుకోలేదు. మీ జీవితాల్లో మార్పులు తేవడం కోసం ఎప్పుడూ నిత్య నూతనంగా ఆలోచిస్తుంటానని చంద్రబాబు చెప్పారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు 73వ పుట్టిన రోజు వేడుకలను మార్కాపురంలో గురువారం జరుపుకున్నారు. టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 73 కిలోల కేక్‌ను చంద్రబాబు మహిళలు, చిన్నారుల నడుమ కట్ చేశారు. చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పేందుకు ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు రాష్ట్రం నలుమూలల నుంచీ తరలివచ్చారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, మహిళలకు చీరలు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలకు తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, ఎమ్మెల్సీ అనురాధ, నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, ఏలూరి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయ్‌కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దామచర్య సత్యలతో పాటు ముఖ్య నేతలంతా పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు

జ్ఞాపిక అందజేస్తున్న నూకసాని బాలాజీ

అద్దంకి మహిళా నేతలతో ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, డోలా..

ప్రజాశక్తి 5
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

## అధికారంలోకి వచ్చాక..

# నిరుద్యోగులకు భృతి ఇస్తా..

- 'వెలిగొండ'ను పూర్తి చేస్తా..
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు తథ్యం
- మార్కాపురం సభలో టిడిపి అధినేత చంద్రబాబు

బహిరంగ సభనుద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

**ప్రజాశక్తి-మార్కాపురం, ఒంగోలు బ్యూరో**

'పశ్చిమ ప్రకాశం కరువుతో అల్లాడిపోతోంది. 1996లో కరువును మాయం చేసేందుకు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశా.. అటవీ అనుమతులు కూడా నేనే తెచ్చా.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేసరికి 95 శాతం వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి.. మిగిలిపోయిన ఐదు శాతం పనులను నాలుగేళ్లలో పూర్తి చేయలేకపోయారు. వెలిగొండ పూర్తి చేస్తే బాధ్యత నాదే..' అని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు భృతి ఇస్తానన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం అత్యంత వెనుకబాటులో ఉన్నమాట వాస్తవమేనని, వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాబోతోందని, వెనుకబాటుతనాన్ని పొగొట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వెనుకబాటులోని పేదల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకున్నానన్నారు. మార్కాపురం ప్రాంతాన్ని రాబోవు కాలంలో అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు అవసరమన్నారు. మార్కాపురం జిల్లాగా చేస్తామని ప్రకటించారు. దీంతో పాటు పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్స్‌ప్రెస్ హైవేలతో మార్కాపురం ప్రాంతం మరింత అభివృద్ధిలో దూసుకుపోయేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ సమస్యను అధిగమిస్తామని, నిరుద్యోగులకు భృతి సౌకర్యం కల్పిస్తామన్నారు. సిఎం జగన్ విద్యుత్ ఛార్జీలు పెంచనంటూనే ఎనిమిది సార్లు పెంచారన్నారు. ఆర్టీసి చార్జీలూ అంతేనన్నారు. ఒకటేమిటి అన్నింటా బాదుడే బాదుడు అన్నట్లుగా భారాలు పెంచారన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పడకేశాయన్నారు. 2019 నుంచి రాష్ట్రానికి సైతాన్ పట్టిందని, దీంతో రాష్ట్రం నాశనం అయ్యిందన్నారు. జగన్ పిచ్చోడు కాకపోతే.. నాలుగేళ్లు మూడు ముక్కల ఆట ఆడి....ఇప్పుడు విశాఖ వెళతానని అంటున్నాడని ఎద్దేవా చేశారు. మనకు రాజధాని లేకుండా చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని చెప్పారు. ఇలాంటి తిక్కశంకరయ్య లాంటి సైకోను ఇడుపులపాయకు సాగనంపాల్సిందేనన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించాలన్నారు. సొంత బాబాయిని కూడా చంపాడని, కోడి కత్తిలా తమ్ముడిన కాపాడేందుకు డ్రామాలాడుతున్నారని పేర్కొన్నారు. మార్కాపురంలో అధికార పార్టీకి చెందిన చోటా నయీమ్ ఆగడాలని హద్దు లేదన్నారు. ఆస్తులను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఇది మంచికి కాదన్నారు. ఈ సభలో జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడారు.

### రోడ్ షోలో బారులు తీరిన జనం

టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు మార్కాపురం వచ్చారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక కోర్టు సెంటర్ నుంచి చంద్రబాబునాయుడు రోడ్ షో చేపట్టారు. చంద్రబాబు రోడ్ షోలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఉన్నారు. రోడ్ షో సందర్భంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాబోయే సిఎం చంద్రబాబు అని నినాదాలు చేశారు. రోడ్ షో బహిరంగ సభ నిర్వహించే ఎస్‌వికెపి కళాశాల వరకు సాగింది. రోడ్ షోలో ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపికి చెందిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు.

## టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకి

# యర్రగొండపాలెంలో పర్యటించే అర్హత లేదు..

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్**

మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

దళితులను అవహేళన చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడికి యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించే అర్హత లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 'దళితుల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా..?' అని అన్న చంద్రబాబు నాయుడుకు, అంబేద్కర్ జయంతి రోజున 'దళితులు ఏమీ పీకలేరు..' అని అన్న లోకేష్‌లకు దళిత నియోజకవర్గంలో పర్యటించే అర్హత లేదని చెప్పారు. యర్రగొండపాలెంలో మీ పార్టీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబును కూడా నెల్లూరు మీటింగ్‌లో చంద్రబాబు అవమానించలేదా? అని ప్రశ్నించారు. ఏ చెట్టూ లేని చోట ఆముదపు వక్షం లాంటి ఎరిక్షన్ బాబే అక్కడ మహా వక్షం అని అనలేదా? అని గుర్తు చేశారు. అలాంటి పార్టీలో ఈ దళిత నాయకులు ఎలా కొనసాగుతారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. మీ హయాంలో కొత్త జిల్లాల విషయం గుర్తుకు రాలేదని, ఇప్పుడు మార్కాపురం జిల్లా చేస్తానంటే ప్రజలు నమ్ముతారా? అని ఎద్దేవా చేశారు. జగనన్న కొత్త జిల్లాలు ఏర్పాటు చేయటంతో పాటు కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు కూడా పెట్టారని తెలిపారు. ఇన్నాళ్లు గుర్తుకు రాని ఎన్టీఆర్ పేరు ఇప్పుడు ఎన్నికలు వస్తుంటే చంద్రబాబుకు గుర్తుకు వస్తుందేమిటని ప్రశ్నించారు. మీ పర్యటనలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ కనబడితే ఒప్పుకోరని, సభల్లో మాత్రం జై ఎన్టీఆర్ అని అంటారని, రెండు నాలుకల ధోరణి మీకే సాధ్యమని ఆరోపించారు. గిద్దలూరులో మీరు మాట్లాడిన తీరు బాధాకరమన్నారు. మహిళలకు పసుపు కుంకుమ పేరుతో మోసం చేస్తే జగనన్న ఆధ్వర్యంలో ఆసరాతో మూడు విడతలుగా మహిళలకు డ్వాక్రా రుణాలు వడ్డీలు మాఫీ చేశాన్నారు. 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న మీరు జిల్లాకు ఎనిమిది నుంచి పదిసార్లు వచ్చారని గుర్తు చేశారు. అప్పుడు ఈ ప్రాంత ప్రజలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్టు విషయం, జిల్లాలో యూనివర్సిటి ఏర్పాటు విషయంలో మీరు ఏమి చేశారని ప్రశ్నించారు. ఐదేళ్ల కాలంలో వెలుగొండ ప్రాజెక్టు సొరంగ మార్గాన్ని ఆరు కిమీ తవ్వితే నాలుగేళ్ల కాలంలో తాము 11 కిమీ తవ్వినట్లు గుర్తు చేశారు. మీరు శిలాఫలకం వేసి వదిలేస్తే కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో, తిరిగి జగనన్న ఆధ్వర్యంలో వేగవంతంగా పనులు పూర్తి చేశామన్నారు. కేవలం ఒకటిన్నర కిమీ మాత్రమే సొరంగ మార్గం మిగిలి ఉందన్నారు. తప్పకుండా పనులు పూర్తి చేసి అక్టోబర్‌లో నీళ్లు ఇస్తామని తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ చేసుకోవడం చేతకాని మీరు మార్కాపురాన్ని నూతన జిల్లాగా ఏర్పాటు చేస్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు. కేవలం 'పార్లమెంట్' ప్రాతిపదికన చేయలేకపోయాము తప్పా లేకుంటే మార్కాపురం జిల్లాగా 13 జిల్లాలతో పాటే చేసేవారమన్నారు. మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో మెడికల్ కళాశాల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఐఏఎస్ అధికారిని సబ్ కలెక్టర్‌గా నియమించామన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో రూ.26 కోట్లతో వంద పడకల వైద్యశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ. 45 కోట్లతో దోర్నాలలో గిరిజనుల కోసం సూపర్ స్పెషాలిటి వైద్యశాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ. 83 కోట్లతో టి-5 కాలువ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వరికపూడిశెల ప్రాజెక్టుతో పుల్లలచెరువు మండలానికి తాగు, సాగునీరు అందనుందన్నారు. నియోజకవర్గంలో నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బిసీలను కేవలం ఓటు బ్యాంకుగా గుర్తిస్తే తమ ప్రభుత్వంలో బిసీలకు సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. ఇలా జగనన్న ప్రభుత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే కుటిల రాజకీయాలు చేయడం సంస్కారం కాదన్నారు. ఈ నేపథ్యంలో దళిత నియోజకరవర్గంలో చంద్రబాబు పర్యటనను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ఏఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, నాయకులు ఐవి సుబ్బారావు, నర్రెడ్డి వెంకటరెడ్డి, గూడా వెంకటరెడ్డి, గోపు వెంకటరెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**కలెక్టర్ దినేష్‌కుమార్**

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక పాటిబండ్ల అంజనీ గోపాలస్వామి ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీతతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిములు చేసే ఉపవాస ప్రార్థనలు ఎంతో నిష్టతో ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జ్ అధికారి అర్చన, మైనారిటీ కార్పొరేషన్ ఈ.డీ. ధనలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి అంజల, మాజీ శాసనసభ్యులు ఆదెన్న, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నగరంలో పలు చోట్ల అన్నదానం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దామచర్ల జనార్ధనరావు ఆదేశాల మేరకు ఒంగోలు నియోజవర్గ నాయకులు మస్తాన్‌దర్గా వద్ద భవన నిర్మాణ రంగ కార్మికులతో కలసి కేకును కోశారు. అనంతరం రాజధాని హోటల్, రిమ్స్ హాస్పిటల్ ఆవరణలో సుమారు 400 మందికి పైగా పేదలు,యాచకులు, రిమ్స్ హాస్పిటల్‌కు రోగులతో వచ్చే సహాయకులకు అన్నదానం చేశారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, 29వ డివిజన్ అధ్యక్షుడు పెద్దిశెట్టి చంద్ర, టిడిపి నాయకులు మాదాసి చంద్ర, నండూరి చంద్ర, జి.భాస్కర్, ఒంగోలు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ కాలే మస్తాన్ వలీ, కనుమూరి సుబ్బారావు, చిరంజీవి, 50వ డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు, 49వ డివిజన్ అధ్యక్షుడు పి.శ్రీను, 2వ డివిజన్ అధ్యక్షుడు అబోతు నారాయణ, 9వ డివిజన్ అధ్యక్షుడు వడ్లమూడి హరికృష్ణ, 10వ డివిజన్ అధ్యక్షుడు బోడపాటి హరిబాబు, పసుమర్తి హగ్గయ్యరాజ్ పాల్గొన్నారు. **శింగరాయకొండ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘగనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జాలమ్మ చెట్టు వద్ద టిడిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, కోనపురెడ్డి వెంకట సుబ్బారావు, మందలపు గాంధీ చౌదరి, ఇమ్మడిశెట్టి రామారావు పాల్గొన్నారు. **జరుగుమల్లి :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుగుల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏలూరి రాంబాబు, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి పేముల విజయనిర్మల, తెలుగు యువత అధ్యక్షుడు ఎనిమిరెడ్డి రమేష్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణ, నరాల సోమయ్య, చదలవాడ బ్రహ్మేంద్రం, వట్టిగుంట శివాజి, కొమ్మాలపాటి కృష్ణ, రావి నాగేశ్వరరావు, కొమ్మాలపాటి ప్రవీణ్, గుండపనేని

ఒంగోలులో అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

జరుగుమల్లిలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, బలరామిరెడ్డి పాల్గొన్నారు. **వెలిగండ్ల :** మండల పరిధిలోని గుడిపాటిపల్లిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కర్నాటి భాస్కరెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి, కేసరి రమణారెడ్డి, గోనా వెంకటయ్య, గోనా బుర్న బాసూ, గంజి రాజా శేఖరరెడ్డి, పద్మ, పల్లెపోగు చిన్ని, దాడిబోయిన రత్తమ్మ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి ఆంజనేయులు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, శనగా నారాయణరెడ్డి, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, మస్తాన్‌వలి, కామేపల్లి వెంకటేశ్వర్లు, యూసూఫ్, తోటా మహేష్ నాయుడు,మంత్రూ నాయక్, షేక్ ఇస్మాయిల్, కంచర్ల సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. **మర్రిపూడి :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు చేరెడ్డి నరసారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ యర్రమోతు శ్రీనివాసులు, తెలుగురైతు జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ జడ్‌పిటిసి తుళ్లూరి నరసింహారావు, మాజీ వైస్‌ఎంపిపి గొంటు హనుమారెడ్డి, వెంకటరెడ్డి, గొంటు నరసారెడ్డి, కె. మోహన్‌రావు, బ్రహ్మయ్య, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పామూరు :** మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, యేలూరి వెంకటేశ్వర్లు, రహంతుల్లా, హుస్సేన్‌రావు యాదవ్, ప్రభాకర్, ఎం. రమణయ్య, వీరబాబు, సుబ్బారావు, రామారావు, సత్యం పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ప్రధాన కార్యదర్శి తాటితోటి నరసింహారావు, గ్రామ అధ్యక్షుడు బొడ్డు శంకర్, మాజీ జడ్‌పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టిఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ నారాయణస్వామి చౌదరి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు మాధవీలత, ఐటిడిపి అధ్యక్షుడు సాదు కొండలరావు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్‌చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం మాజీ అధ్యక్షుడు చుండూరి నాగేశ్వరరావు, మహిళా అద్యక్షురాలు ఝాన్సీరాణి, మారెళ్ళ వెంకట్రావు, రమేష్, వెంకటాద్రి, జనార్దన్ శ్రీను పాల్గొన్నారు. ఉప్పుగుండూరు టిడిపి గ్రామ అధ్యక్షుడు కాట్రగడ్డబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. **మద్దిపాడు :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎం, నాయకులు రామలింగం, అనిల్ కుమార్, ఆర్,ప్ర పభాకర్రావు, ప్రభుదాసు, దేవభక్తిని ప్రసాద్, రావి, నరసింహారావు, దాసరి రమేష్, కడియాల రఘు తదితరులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనులు పూర్తి చేయాలి

**పెద్దదోర్నాల :** నాడు- నేడు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంఇఒ మస్తాన్ నాయక్ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో గురువారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నాడు- నేడు పనులను పూర్తి చేయించాలన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తరగతి విద్యార్థులకు చేత దరఖాస్తులు చేయించాలన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయలు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## దోర్నాలలో ఇఫ్తార్ విందు

**యర్రగొండపాలెం :** పెద్దదోర్నాలలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సమ్మద్ బాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, అంబటి వీరారెడ్డి, మాబు సాహెబ్, భట్టు సుధాకర్‌రెడ్డి, రాజయ్య, రఫి, ఖాన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## 30న గౌతమ బుద్ధ జయంతి సభ

**శింగరాయకొండ :** శింగరాయకొండ రైల్వేస్టేషన్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 30న 2586 గౌతమ బుద్ధ జయంతి సభ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన ప్రతాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధజయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అల్లు వెంకటేశ్వర్లు, ఉపాసక గాండ్ల హరిప్రసాద్, అంబటి కొండలరావు, పుల్లకూర కష్ణయ్య, సుదర్శి బాలయ్య, దామవరపు రాంబాబు, అరిసపోగు శ్రీనివాసులు, మద్దూలూరి రమణయ్య, సుదర్శి కోటేశ్వరరావు, చుండూరు సుబ్బారావు, చిరంజీవి, చానమాల కోటేశ్వరరావు, తులిబిల్లి అశోక్‌బాబు, కసుకుర్తి రాజు,దన్యాసి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కంటి అద్దాలు అందజేత

**సంతనూతలపాడు :** సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంతనూతలపాడు, మైనంపాడు, రుద్రవరం హైస్కూల్‌లో స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా విద్యా ర్థులకు కంటి వైద్య పరీక్షలు గురువారం నిర్వహించారు. సంతనూతల పాడు హైస్కూల్‌లో 53 మంది,మైనంపాడు హైస్కూల్‌లో 24 మంది, రుద్రవరం హైస్కూల్‌లో 17 మంది కంటి అద్దాలు అవసరమని నిర్ధారించారు. వారికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ ప్రసాద్ పర్యవేక్షణలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామారావు, నాగమల్లేశ్వరి, శ్రీనివాసరావు చేతుల మీదుగా కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం మల్లీశ్వరి ఎంఎల్ హెచ్‌పి శ్రీకాంత పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత

**చీమకుర్తి :** చీమకుర్తి మండలం బూదవాడ పంచాయతీ పరిధిలోని యల్లయ్యనగర్ ముస్లిం సోదరులకు మాజీ ఎంపిపి మేదరమెట్ల ఈశ్వరమ్మ శ్రీనివాసులు దంపతులు గురువారం రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా జెవివి జిల్లాగౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా తోఫా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేదరమెట్ల శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చలువాది బదరీనారాయణ, సర్పంచి మరియమ్మ, ఎంపిటిసి పాపిరెడ్డి, సత్యం, పెదాంజనేయులు, బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి రవికుమార్,చాందబాషా, బాషా పాల్గొన్నారు.

## బస్సు పాస్‌లు పంపిణీ

**చీమకుర్తి :** స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు చీమకుర్తి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్సులు పంపిణీ చేశారు.ప్రముఖ వ్యాపారి పువ్వాడ లక్ష్మీనరసింహస్వామి బస్‌పాస్‌లు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు గొల్లపూడి చౌదరి, పరాంకుశం శ్రీనివాసమూర్తి, వీరారెడ్డి, తిరుపతిరెడ్డి, ముప్పూరి చలమయ్య, కడవ రామకృష్ణ, చిన్న వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

## సంపద కేంద్రంలో పరిశీలన

**కొత్తపట్నం :** మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో నున్న చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి జివి.నారాయణ రెడ్డి గురువారం పరిశీలించారు. వేసవి నేపథ్యంలో పారిశుధ్య కార్మికులకు ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. తాగునీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వర్మీకంపోస్టు తయారీని పరిశీలించారు.పొడి చెత్తను వేరు చేసి అమ్మాలని సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంపై ప్రజలకు చైతన్యం కల్పించాని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య ,సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

**యర్రగొండపాలెం :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం యర్రగొండపాలెంలో పర్యటించనున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని ఆయన కోరారు.నాలుగేళ్ల జగన్ పాలనలో పశ్చిమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెనుకబడిన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాల్సిన అవసరంఉందన్నారు. జిల్లా ఏర్పాటు విషయంలో పశ్చిమ ప్రాంత అధికార పార్టీ నాయకులు నోరు మొదపలేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలోనూ వాయిదాల మీద వియిదాలు వేస్తూ పబ్బం గడుపుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు పర్యటన పశ్చిమ ప్రాంతంలో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు.

## సెల్‌ఫోన్ రిపేరుపై ఉచిత శిక్షణ

**ఒంగోలు క్రైం :** గ్రామీణాభివద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (రూడ్ సెట్) ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ మరియు సెల్ ఫోన్ రిపైర్లపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు భాగ్యనగర్‌లోని సంస్థలో వచ్చేనెల 11 నుంచి 30 రోజులు ఉచిత శిక్షణ నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి పూర్తిగా ఉచితమన్నారు. శిక్షణకు ప్రకాశం జిల్లాకి చెందిన పురుషులు మాత్రమే అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9573363141,8309915577 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

### మంత్రి ఆదేశాలతో ...

## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

పెద్దారవీడు గ్రామంలో నీటి ఎద్దడి నెలకొంది. దీంతో ప్రజలు నీటి కోసం మండల పరిషత్ అభివద్ధి కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. వాహన చోదకులు అవస్థలు పడ్డారు. నీటి సమస్య గురించి ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి వినుకొండ సుగంధర్ దష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు తెలియజేశారు. అధికారులు రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దష్టికి తీసుకెళ్లారు. స్పందించి మంత్రి పెద్దారవీడు గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన చోట బోరు ఏర్పాటు చేయాలన్నారు. తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని ఆర్‌బ్ల్యుఎస్ అధికారులకు మంత్రి సూచించారు. దీంతో ట్యాంకర్ల ద్వారా గురువారం నీటిని సరఫరా చేసినట్లు గ్రామ సర్పంచి దుగ్గెం చెన్నమ్మ తెలిపారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరించిన రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ సురేష్‌కు, సర్పంచి దుగ్గెం చెన్నమ్మకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

పలుచోట్ల మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు సంబరాలు

**ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం**

మండలంలోని ఛందోలు గ్రామంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సయ్యద్ నిజాం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి ఛందోలు గ్రామాన్ని పసుపుమయంగా మార్చారు. బాపట్ల పార్టీ బాధ్యుడు వేగేసిన నరేంద్రవర్మ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కేక్ కటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన వేగేశన నరేంద్ర మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. వీరి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. ఈ రోజు కార్యక్రమం చూస్తుంటే మినీ మహానాడును తలపించే విధంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం 2 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మీరా, మైనారిటీ పార్లమెంటరీ అధ్యక్షుడు ఖాసీం, మదార్‌బాషా, అన్వర్ సైదా, వెంకట్రావు, కిషోర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పీటర్‌పాల్, నరసయ్య, శ్రీనివాసరాజు, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**రేపల్లె:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.



ఛందోలులో కేక్‌ను కట్ చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ

ఆయన మరిన్ని పుట్టినరోజు పండుగలు జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకునే విధంగా అటు ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇటు విభజన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. కార్యక్రమంలో జీవి నాగేశ్వరరావు, జివి రామారావు, మేక పూర్ణచంద్రరావు, పట్టాభి రామారావు మహిళా నాయకులు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక గురువారం భట్టిప్రోలులో ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కమిటీ కన్వీనర్ వాకా శేషుబాబు ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేపల్లె మాజీ ఎంఎల్‌ఏ ముమ్మనేని

రేపల్లెలో..

వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు రాక్షస పాలన కొనసాగుతోందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపి దిక్కులేని స్థితిలో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పెరిగిన గ్యాస్, విద్యుత్ నిత్యావసర ధరలతో అల్లాడుతున్నారన్నారు. ఇచ్చేది 10 రూపాయలు తీసుకునేది 100 రూపాయలుగా పాలన కొనసాగుతోంద న్నారు. ఈ సైకో పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలంతా నడుంబిగించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు రానున్న పుట్టిన రోజును అధికార టీడీపీ పాలనలో జరుపుకునే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వై కరుణ శ్రీనివాసరావు, నాయకులు జగన్నదరవు, పుణ్య శ్రీనివాసరావు, మాచర్ల నాగరాజు, డోలా శివకుమార్, దీపాల ప్రసాద్, అనగాని ఏడుకొండలు, యడ్ల జయశీల రావు, కనపర్తి సుందరరావు, జంగం శ్యాంసన్, పంచుమర్తి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

**సంతమాగులూరు:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా, గురువారం మండలంలోని పుట్టావారిపాలెం గ్రామ సమీపంలో ఉన్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాడిపర్తి వెంకటరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రమేష్, ధూపాటి ఏసోబు, కొనికి శ్రీనివాసరావు, కొనికి గోవిందమ్మ, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు, సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెంలో గొట్టిపాటి గెస్ట్‌హౌస్‌లో కేక్ కటింగ్

వృద్ధుల ఆశ్రమానికి సాయం అందించే సందర్భంగా వృద్ధులు

## దానధర్మాలతో సమాజానికి మేలు

**ప్రజాశక్తి-అద్దంకి**

మనకు ఉన్నదానిలో సమాజంలో ఎంతో కొంత దానధర్మాలు చేయడం ద్వారా కొంతవరకు సమాజానికి ఉపయోగపడిన వారమవుతామని జియో నిరంజన్ అన్నారు. గురువారం సింగరకొండలోని వయోవృద్ధుల ఆశ్రమానికి జియో నిరంజన్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా 10 భోజనం బల్లలు, 30 కుర్చీలు అందించారు. వీటి విలువ రూ.35 వేలు ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఒంగోలు జియో మేనేజర్ సీతారాం, చీరాల మేనేజర్ సాతులూరి సాంబశివరావు, ప్రకాశం నెట్‌వర్క్ మేనేజర్ కావూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

## జీతాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత

**ప్రజాశక్తి-బాపట్ల రూరల్**

సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని అమరావతి ప్రభుత్వ ఉద్యోగుల జేఏసి చైర్మన్ సురేష్‌బాబు అన్నారు. గురువారం ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు బాపట్లలోని ప్రధాన బ్యాంకులు ఎస్‌బిఐ మెయిన్ బ్యాంక్‌ను సందర్శించి బ్యాంక్ మేనేజర్లకు వినతిపత్రం అందించారు. బ్యాంకు రుణాలు తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నెల నెల ఈఎంఐల విషయంలో ఒత్తిడి పెట్టవద్దని, పెనాల్టీలు వేయవద్దని వారు ప్రధాన బ్యాంక్ మేనేజర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు ఎ సుమంత్ రాజ్, రెవెన్యూ సంఘ కోశాధికారి బి ఓంకార్, ప్రచార కార్యదర్శి డి అర్జున్, జిల్లా నాయకులు పెరుగు శ్రీనివాసరావు, జాసన్, సిటీ యూనిట్ చైర్మన్ సహాయ కార్యదర్శి జాసన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హోమియో మందులు పంపిణీ

**ప్రజాశక్తి-పంగులూరు**

హెూమియో మందును పంచుతున్న రఘుచంద్

ప్రజారోగ్య వేదిక అద్దంకి డివిజన్ ఆధ్వర్యంలో, మండలంలోని కశ్యాపురం గ్రామంలో బుధవారం సాయంత్రం వడదెబ్బ నివారణ హెూమియో మందును పంపిణీ చేశారు. స్థానిక కోదండ రామస్వామి దేవాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో, 'నేట్రంమూర్-30' అనే హెూమియో మందును 400 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు కె రఘుచంద్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉండటం వలన అనేకమంది వడదెబ్బకు గురవు తున్నారని అన్నారు. వడదెబ్బ వల్ల ఈపాటికే ఆరోగ్యాలు దెబ్బతినడంతోపాటు, అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోతు న్నారని అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వృద్ధులు, పిల్లలతో పాటు మిగతావారు కూడా అనేక జాగ్రత్త లు పాటించాలని రఘుచంద్ కోరారు. వడదెబ్బ నివారణకు హెూమియో మందు చక్కగా పనిచేస్తుందని తెలిపారు. త్వరలో గ్రామంలో ప్రజారోగ్య వేదిక గ్రామ కమిటీని ప్రకటించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ధూళిపాళ్ల కోటిస్వామి, ధూళిపాళ్ల కోటేశ్వరరావు, కూకట్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా కార్యాలయంలో విచారణ చేస్తున్న బాపట్ల జిల్లా పీడీ

## మెప్మా అవకతవకలపై విచారణ

**ప్రజాశక్తి-రేపల్లె:** స్వయం సహాయక సంఘాల పేరుతో వివిధ బ్యాంకులలో రుణాలు పొంది, చెల్లించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ బాపట్ల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ హెచ్చరించారు. పురపాలకసంఘం ఆధ్వర్యంలోని మెప్మాలో ఇటీవల జరిగిన అవకత వకలపై గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రేపల్లె శాఖలో నిరక్షరాస్యుల పేరుతో రుణాలు పొందిన మాట వాస్తవమే అన్నారు. మొత్తం జీడిసిసి బ్యాంకులో 11 గ్రూపులు 2021లో సుమారు 36 లక్షల 53 వేల రూపాయలు రుణాలు పొందారని తెలిపారు. వీటిలో 7 గ్రూపులకు గాను 8 లక్షల రూపాయలు రికవరీ అయ్యాయని, మరో నాలుగు గ్రూపుల కింద రూ.28 లక్షలు రికవరీ చేయాల్సి ఉందని అన్నా రు. రుణాలు పొంది రికవరీ చేయని గ్రూపులకు ఇప్పటికే నోటీసులు అందజేసినట్లు తెలిపారు. బ్యాంకు రుణాల కుంభకోణంలో సీఓల పాత్ర లేదన్నారు. మెప్మాలో పనిచేస్తున్న కొందరు గ్రూప్ సభ్యులు ఆర్పీని ప్రసన్నం చేసుకుని అడ్డదారుల్లో రుణాలు పొందినట్లు వివరించారు. బ్యాంకు అధికారులు సభ్యులకు రుణాలు మంజూరు చేసేటప్పుడు మెప్మా వెబ్‌సైట్‌లో పొదుపు సంఘాల ఆధార్ సీడింగ్ ను పరిశీలించాలని తెలిపారు. బ్యాంకులకు తప్పుడు సమాచారం అందించి రుణాలు పొందినవారు తక్షణం చెల్లించేలాగా బ్యాంకు అధికారులు మెప్మా సిబ్బంది ఒత్తిడి తీసుకు రావాలని కోరారు. రికవరీ చెయ్యని వారిపైనే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మెప్మా సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, మెప్మా సీఎంఎం సుగుణ, ఆర్పీలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు వీడ్కోలు సభ

**ప్రజాశక్తి-వేటపాలెం**

సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో పాలిటెక్నిక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విడ్కోలు సభ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సంయుక్తంగా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు మోయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ సమాజంలోని ఉన్నత స్థాయిలోని వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అంకితభావంతో కృషిచేసి సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. సమాజ, దేశ అభివద్ధికి పాటుపడాలని తెలిపారు. పాలిటెక్నిక్ డెప్యూటీ డైరక్టర్ డాక్టర్ కె విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను, విద్యను నేర్పిన గురువులను గౌరవించాలని, వారి పట్ల కృతజ్ఞతతా భావంతో మెలగాలని అన్నారు. విద్యార్థులు సరైన రీతిలో కృషి చేసినట్లైతే అత్యుత్తమ స్థాయిలో స్థిరపడవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా, ఆధునిక టెక్నాలజీలను నేర్చుకొని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ రెండో సంవత్సరం విద్యార్థులు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

'చంద్రన్న'కు
స్వాగతం... సుస్వాగతం...
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి
గౌ॥ నారా చంద్రబాబునాయుడు గారు
నేడు యర్రగొండపాలెం పట్టణంలోజరిగే
'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొనేందుకు
విచ్చేయుచున్న శుభ సందర్భంగా
స్వాగతం... సుస్వాగతం...
చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి, పెద్దారవీడు
గుమ్మా గంగరాజు, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి
జిడ్డా రవి, మాజీ జడ్‌పిటిసి, పెద్దారవీడు
దండా వెంకటేశ్వరరెడ్డి టిడిపి మండల నాయకులు, దేవరాజుగట్టు
వెన్నా బోడిరెడ్డి, తెలుగు సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు
ఆకుమళ్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచి, బి.చెర్లోపల్లి
లింగాల అబ్రహం తంగిరాలపల్లి మాజీ సర్పంచి, టిడిపి ఎస్సీసెల్ వై.పాలెం నియోజకవర్గ అధ్యక్షులు
నక్కా శ్రీను, జిల్లా ఐటిడిపి అధ్యక్షులు
తోకల ఎల్లయ్య, టిడిపి జిల్లా బిసి సెల్ మీడియా కో ఆర్డినేటర్
వెన్నా వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి, గొబ్బూరు
వెన్నా సుబ్బారెడ్డి, టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి
దుగ్గెంపూడి మల్లారెడ్డి, టిడిపి మండల నాయకులు, బోడిరెడ్డిపల్లి
పాముల పోలురాజు, టిడిపి మండల ఉపాధ్యక్షులు, గుండంచెర్ల
పాముల పోలురాజు, తెలుగు యువత పెద్దారవీడు మండల అధ్యక్షుడు, సుంకేసుల
మండ్లా మల్లికార్జున, టిడిపి వాల్మీకి జిల్లా కన్వీనర్
గుంటక రమణారెడ్డి, తెలుగు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు
పోలెబోయిన రమణ, (బుజ్జి) టిడిపి నాయకులు
శింగారెడ్డి అచ్చిరెడ్డి టిడిపి నాయకులు, సిద్దినాయునిపల్లి
గొట్టం వెంకటరెడ్డి, టిడిపి పెద్దారవీడు గ్రామ పార్టీ అధ్యక్షులు
కొమ్ముల గురవయ్య, టిడిపి నాయకులు,రామాయపాలెం
కోనంగి పెద్ద పాలంకయ్య, టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి, కర్రోలు
అనుముల ప్రసాద్, టిడిపి నాయకులు, సుంకేసుల
తెలుగుదేశం పార్టీ, పెద్దారవీడు మండలం,ప్రకాశం జిల్లా